
ఆంధ్రజ్యోతి



5 కర్నూలు జిల్లా వార్తలు

సోమవారం 11 మార్చి 2024

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం కానుందా..? బోగస్ ఓటర్ల తీర్పే కీలకం అవుతుందా..? ఓటర్ల జాబితాను పరిశీలిస్తే అవుననే సమాధానం వస్తోంది. ఒకే వ్యక్తికి రెండు మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంది. ఇది ఎలా సాధ్యం..? అంటే మాత్రం సమాధానం లేదు. బీఎల్ఓలతో వైసీపీ నాయకులు కుమ్మక్కై భారీగా బోగస్ ఓట్లు చేర్పించారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్క కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో 3,700 వేలకు పైగా, నగరపాలక సంస్థ పరిధిలో 6,700లకు పైగా బోగస్ ఓట్లు (డబుల్ ఎంట్రీలు) రాజకీయ పార్టీలే గుర్తించాయంటే.. సమగ్ర విచారణ చేస్తే జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున బోగస్ ఓట్ల బండారం బయట పడే అవకాశం లేకపోలేదు. బోగస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టరు డాక్టర్ జి.సృజనకు టీడీపీ నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేశారు.



బోగస్ ఓట్ల బండారం..!



కర్నూలు నగరంలో రెండు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు కలిగిన వ్యక్తుల జాబితా

- ఒకే వ్యక్తికి రెండు కేంద్రాల్లో ఓటు
- కర్నూలు కార్పొరేషన్ పరిధిలో 6,700 పైగా డబుల్ ఎంట్రీలు
- బీఎల్ఓలతో వైసీపీ నేతల కుమ్మక్కు?
- కలెక్టర్ జి.సృజనకు ఫిర్యాదు చేసిన టీడీపీ


కర్నూలు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2023 అక్టోబరు 27 నుంచి డిసెంబరు 9వ తేది వరకు 'స్పెషల్ సమ్మరీ రివిజన్-2024' నిర్వహించారు. జనవరి 22న తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డూప్లికేట్ ఓటర్లు 1.46 లక్షల గుర్తించి తొలగించారు. 18 ఏళ్ల పైబడి అర్హులైన 2.20 లక్షల మందికి కొత్తగా ఓటు హక్కు కల్పించారు. జిల్లాలో 20,14,794 ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేశామని కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. అయినా భారీగా బోగస్ ఓట్లు వెలుగు చూస్తుండటాన్ని బట్టి చూస్తే.. బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్ఓలు) పారదర్శకతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటి ఓటర్ల పరిశీలన నిర్వహించి బోగస్ ఓట్లు తొలగించామని అధికారులు అంటున్నారు. అదే నిజమైతే ఒకే వ్యక్తికి రెండు మూడు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఎలా ఉంటుంది..?

● నగరంలోనే 6,700 పైగా బోగస్ ఓట్లు

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో కర్నూలు, పాణ్యం, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో 2,70,942 ఓటర్లు ఉన్నారు. జనవరి 22న జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేసిన ఓటర్ల జాబితాను పరిశీలిస్తే.. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒక్కటే 3,700లకు పైగా బోగస్ (డబుల్ ఎంట్రీలు) ఓట్లు గుర్తించారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం వార్డుల్లో ఓటు హక్కు కలిగిన వ్యక్తులకు కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లో కూడా ఓటు హక్కు కల్పించారు. ఇలాంటి బోగస్ ఓటర్లు 2,982 వరకు ఉన్నట్లు గుర్తించారు. అంటే కార్పొరేషన్ పరిధిలోనే 6,700లకు పైగా బోగస్ ఓట్లు రాజకీయ నాయకులు గుర్తించారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తే కర్నూలులో ఒక్కటే కాదు.. జిల్లా వ్యాప్తంగా ఇంకెన్నీ వేల బోగస్ ఓట్లు ఉంటాయోనని, రాబోయే ఎన్నికల్లో ఆ బోగస్ ఓట్లను ఎలా ఎదుర్కోవాలి..? అని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. బోగస్ ఓట్లు సమగ్ర వివరాలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు గత బుధవారం ఫిర్యాదు చేశారు. పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో ఆమె కూడా ఆశ్చర్యం వ్యక్తం చేయడంతో పాటు విచారించి తొలగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ఇన్ని ఓట్లు ఎలా?

తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో బోగస్ ఓట్ల బండారం బయట పడింది. రాష్ట్ర వ్యాప్తంగా అధికారం పార్టీ వైసీపీ ముఖ్య నాయకులు బీఎల్ఓలు, వలంటీర్లను అడ్డం పెట్టుకొని లక్షలాది బోగస్ ఓట్లు చేర్పించారని గత ఏడాది కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ రాష్ట్ర నాయకత్వం ఫిర్యాదు చేసింది. స్పందించిన సీఈసీ ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024కు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా 2023 జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించి.. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లి ఓటర్లను తొలగించడంతో పాటు అర్హులైన ఓటు హక్కు కల్పిస్తూ.. అదే ఏడాది అక్టోబరు 27న ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ జి.సృజన విడుదల చేశారు. అదే రోజు నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 నిర్వహించి.. ఈ ఏడాది జనవరి 5వ తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. రెండు విడుతల్లో సమగ్రంగా పరిశీలించి.. మృతి చెందిన, శాశ్వత వలస వెళ్లిన ఓటర్లు, డబుల్ ఎంట్రీ ఓటర్లను గుర్తించారు. అనంతరం ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 సందర్భంగా 51,371 ఓట్లు, స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 సందర్భంగా 92,439 ఓట్లు కలిపి 1,43,810 ఓట్లు తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు. కర్నూలులో ఒక్కటే 28 వేలకు పైగా బోగస్ ఓట్లను తొలగించినట్లు అధికారులు ఇచ్చిన లెక్కలు ద్వారా తెలుస్తోంది. అదే నిజమైతే తుది జాబితాలో ఈ స్థాయిలో బోగస్ ఓట్లు ఎలా ఉన్నాయనే ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి.





వాస్తవాలు కొన్ని..

- కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అలియ షేక్‌కు బూత్ నంబరు 30లో ఓటరు సంఖ్య 549, ఇంటి నంబరు 45-24బి-48-ఏ24లో జడ్‌జీఎఫ్ 3518768, బూత్ నంబరు 127లో ఓటరు సంఖ్య 1416, ఇంటి నంబరు 7/2ఏలో జడ్‌జీఎఫ్ 4154456 కింద రెండు చోట్ల ఓటు ఉంది.
- షేక్ అల్లాబకాష్‌కు బూత్ నంబరు 228లో ఓటరు సంఖ్య 692, ఇంటి నంబరు 1-270-జీ-50లో జడ్‌జీఎఫ్ 3554300, బూత్ నంబరు 229లో ఓటరు సంఖ్య 664, ఇంటి నంబరు 1-270-జీ-50లో జడ్‌జీఎఫ్ 4008678 రెండు ఓట్లు ఉన్నాయి.
- అలబాయిగారి నందానికి బూత్ నంబరు 88లో ఓటరు సంఖ్య 894, ఇంటి నంబరు 49/50ఏ-591లో జడ్‌జీఎఫ్ 4102620, బూత్ నంబరు 91లో ఓటరు సంఖ్య 250, ఇంటి నంబరు 250, 50-ఏ-591లో జడ్‌జీఎఫ్ 39440806 కింద ఓటు ఉంది.
- షేక్ అల్లాబకాష్‌కు బూత్ నంబరు 116లో ఓటరు సంఖ్య 46, ఇంటి నంబరు 46/163/26-20-01లో జడ్‌జీఎఫ్ 3890225, బూత్ నంబరు 123లో ఓటరు సంఖ్య 485, ఇంటి నంబరు 46/175-5లో జడ్‌జీఎఫ్ 3799418 కింద రెండు ఓట్లు ఉన్నాయి.
- షేక్ అమాన్ బాషాకు బూత్ నంబరు 232లో ఓటరు సంఖ్య 220, ఇంటి నంబరు 31-7లో జడ్‌జీఎఫ్ 4023198, బూత్ నంబరు 233లో ఓటరు సంఖ్య 830, ఇంటి నంబరు 31-7లో జడ్‌జీఎఫ్ 4016648 కింద రెండు పోలింగ్ కేంద్రాల్లో రెండు ఓట్లు ఉన్నాయి.
- అన్న అమీన్ షేక్ పేరిట బూత్ నంబరు 195లో ఓటరు సంఖ్య 1104, ఇంటి నంబరు 52-75-ఏ1లో జడ్‌జీఎఫ్ 4070421, బూత్ నంబరు 195లో ఓటరు సంఖ్య 1162, ఇంటి నంబరు 52/75-శీలో జడ్‌జీఎఫ్ 4203444లో కూడా ఓటు హక్కు కల్పించారు.
- పి.అమీర్‌ఖాన్ పేరిట బూత్ నంబరు 56లో ఓటరు సంఖ్య 547, ఇంటి నంబరు 51-980-14లో జడ్‌జీఎఫ్ 3402799, బూత్ నంబరు 57లో ఓటరు సంఖ్య 973, ఇంటి నంబరు 51-9-3911లో జడ్‌జీఎఫ్ 0780469 రెండు ఓట్లు ఉన్నాయి.
- షేక్ అమీరూన్ బీఈవైకు బూత్ నంబరు 234లో ఓటరు సంఖ్య 1411, ఇంటి నంబరు 33/17ఏలో జడ్‌జీఎఫ్ 4147963, బూత్ నంబరు 246లో ఓటరు సంఖ్య 3, ఇంటి నంబరు 33-17/ఏ/2లో జడ్‌జీఎఫ్ 3889243 కింద రెండు చోట్ల ఓటు హక్కు ఇచ్చారు.
- షేక్ మహ్మద్ అల్తాఫ్‌కు బూత్ నంబరు 99లో ఓటరు సంఖ్య 1254, ఇంటి నంబరు 46/631లో జడ్‌జీఎఫ్ 4182168, బూత్ నంబరు 114లో ఓటరు సంఖ్య 74, ఇంటి నంబరు 46/631లో జడ్‌జీఎఫ్ 3532256లో కూడా ఓటు హక్కు కల్పించారు.
- అమీన్ ఫాతిమా షేక్ పేరిట పోలింగ్ కేంద్రం నంబరు 71లో ఓటరు సంఖ్య 52, ఇంటి నంబరు 9-1-ఏ-166-ఏలో జడ్‌జీఎఫ్ 3964913, బూత్ నంబరు 81లో ఓటరు సంఖ్య 448, ఇంటి నంబరు 49-1-ఏ-166-ఏలో జడ్‌జీఎఫ్ 3963501, పోలింగ్ కేంద్రం నంబరు 85లో ఓటరు క్రమ సంఖ్య 123, ఇంటి నం. 49/1-ఏ-166-ఏలో జడ్‌జీఎఫ్ 3872728 కింద ఏకంగా మూడు చోట్ల ఓటు హక్కు ఇచ్చారు.

పైవన్నీ మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే ఇవి. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కటే 3,735, పాణ్యం, కోడుమూరు నియోజకవర్గాల పరిధిలో వార్డుల్లో 2,982 పైగా బోగస్ ఓట్లు ఉన్నట్లు పక్కా ఆదారాలతో జిల్లా కలెక్ట ర్‌కు పలు ఫిర్యాదులు వెళ్లాయి. వీటి పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

ముస్లింల సంక్షేమమే లక్ష్యం

- టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తక్ అహ్మద్
- కర్నూలులో 'ముస్లిం పిలుపు... టీడీపీ గెలుపు'



పాతబస్తీలో మాట్లాడుతున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), మార్చి 10: ముస్లింల సంక్షేమం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తక్ అహ్మద్ అన్నారు. ఎప్పటికీ ముస్లింలు టీడీపీ వైపే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు నగరంలోని పాతబస్తీ గడియారం ఆస్పత్రి సర్కిల్‌లో ఆదివారం రాత్రి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ ఆధ్వర్యంలో 'ముస్లిం పిలుపు. టీడీపీ గెలుపు' కార్యక్రమం జరిగింది. టీజీ భరత్ పిలుపుతో వేలాది మంది ముస్లింలు ఈ బహిరంగ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తక్ అహ్మద్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో ముస్లింలు ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి టీడీపీని గెలిపించాలని కోరారు. ముస్లింల సంక్షేమానికి చంద్రబాబు ఎప్పటికీ కట్టుబడి ఉంటారన్నారు.

అభివృద్ధి చేసి చూపుతాం: టీజీ భరత్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది టీడీపీ, ముఖ్యమంత్రి అయ్యేది చంద్రబాబు నాయుడేనని టీజీ భరత్ పేర్కొన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ నగరాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, అదేవిధంగా తాను కూడా నగరల ముస్లింలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను ముస్లింలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తన సొంత మేనిఫెస్టోలో నగరాభివృద్ధి కోసం ఆరు గ్యారెంటీలు ఇచ్చానని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక తాను అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలతోనే ఉన్నానని, కోవిడ్ కష్టకాలంలోనూ ప్రజలకు సేవ చేశానని ఆయన చెప్పుకొచ్చారు.

'హఫీజ్ ఖాన్ చేసిందేమీ లేదు'

టీడీపీ మైనార్టీ సెల్ మహిళా నాయకురాలు ముంతాజ్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి టీజీ కుటుంబం ఎంతో సేవ చేసిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ముస్లిం అయినప్పటికీ మనకోసం ఏమైనా చేశారా? అని ప్రశ్నించారు. మసీద్, మదరసా నిర్మించారా..? వక్ఫ్‌బోర్డు ఆస్తులకు ఏమైనా రక్షణ కల్పించారా? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ముస్లింలు అన్నివిధాల అణచివేతకు గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అర్షద్, మైనార్టీ నాయకులు అబ్బాస్, నౌషాద్, సోమిశెట్టి నవీన్, బొల్లెద్దు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డీసీసీబీ బోర్డు సమావేశం

కర్నూలు(అగ్రికల్చర్), మార్చి 10: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బోర్డు సమావేశం సోమవారం బ్యాంకు కాన్ఫరెన్స్ హాల్లో జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సందర్భంగా జరుగుతున్న ఈ సమావేశంలో తమకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలు ఉంటాయనీ ఉమ్మడి కర్నూలు జిల్లాల రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. బ్యాంకు చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి ఆధ్వర్యంలో సీఈవో విజయకుమార్, జిల్లా సహకార శాఖ అధికారి రామాంజనేయులు ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.



జనసందోహం నడుమ సాగుతున్న రథోత్సవం (ఇన్‌సెట్‌లో ఉత్సవమూర్తులు)

రమణీయం..మహానందీశ్వరుడి రథోత్సవం

మహానంది, మార్చి 10 : మహానంది క్షేత్రంలో రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయంలోని స్వామి, అమ్మవార్లతోపాటు పెళ్లి పెద్దగా వ్యవహరించిన బ్రహ్మనందీశ్వరుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి రుత్వికులు పూజలు నిర్వహించారు. రథ శాల వద్ద శాస్త్రోక్తంగా నారికేళతోపాటు హోమాలు, గుమ్మడి కాయలను సమర్పించారు. అనంతరం ఆలయం నుంచి ఉత్సవమూర్తులను రథశాల వద్దకు మేళతాళాలతో తీసుకొచ్చి రథంపై ఆశీనులు గావించారు. సాంప్రదాయం ప్రకారం కుమ్మరి వీరయ్య భక్తి శ్రద్ధలతో చేసిన కుంభాన్ని రథ శాల వద్దకు తీసుకొచ్చి మూడు ప్రదక్షిణలు చేసి కుంభ బలిని సమర్పించారు. అనంతరం మహానంది మండల తహసీల్దార్ ఆదినారాయణ, ఆలయ ఈవో కాప చంద్రశేఖర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ ప్రవీణ్‌కుమార్, శివ రాత్రి కళ్యాణ దాతగా వ్యవహరించిన లక్కబోయిన ప్రసాద్‌తో పాటు అధికారులు సాయంత్రం రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవం సమయంలో మహిళల కోలాటం, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు ఎర్రమల్ల మధు, వెంకటేశ్వర్లుతోపాటు పలు శాఖల అధికారులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఉదయం అశ్వవాహనంపై మహానందీశ్వరుని గ్రామోత్సవం నిర్వహించారు.

బ్రహ్మోత్సవాలకు

యాగ పూర్ణాహుతి

శ్రీశైలం, మార్చి 10: శ్రీశైలంలో నవాహ్నిక దీక్షతో 11 రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం పదో రోజుకు చేరుకున్నాయి. సోమవారం ఉదయం అర్చకులు, వేదపండితులు యాగ పూర్ణాహుతి, వసంతోత్సవం, అవభృదం, త్రిశూల స్నానం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి యాగశాలలో చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధ ద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమ గుండంలో ఆహుతిగా సమర్పించి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు, అధికారులు

కోలాహలంగా 'కాల్వబుగ్గ' రథోత్సవం



కాల్వబుగ్గలో రథాన్ని లాగుతున్న భక్తులు

ఓర్వకల్లు, మార్చి 10: కాల్వబుగ్గ రామేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. స్వామివారి రథోత్సవం సందర్భంగా క్షేత్ర పరిసరాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించి, పల్లకిలో అధిష్టించి నందికోల సేవ, భాజాభజంత్రీ వాయిద్యాలతో ఉత్సవ మూర్తులను ఊరేగించారు. రాజగోపురం వద్ద రథంపై ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవమూర్తులను రథంపై అధిష్టింపజేశారు. వందలాది మంది భక్తజనం రథాన్ని లాగుతూ శివనామస్మరణ చేశారు. ఆలయం ముందు నుంచి నంది విగ్రహం వరకు సాగిన రథం సాయంత్రానికి యథాస్థానానికి చేరుకుంది. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆలయ ఈఓ డీఆర్‌కేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా కొనసాగాయి.



రథంపై విహరిస్తున్న ఉత్సవమూర్తులు

పంట లేక తంట


గోదాముల్లో భద్రపరిచిన సబ్సిడీ బియ్యం



- భారీగా తగ్గిన సన్న వడ్ల సాగు
- క్వింటా బియ్యం రూ.6 వేల నుంచి రూ.6,500
- కొనలేకపోతున్న సామాన్యులు

కర్నూలు(అగ్రికల్చర్), మార్చి 10: ఒకప్పుడు సన్న బియ్యం ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉన్న ఉమ్మడి కర్నూలు జిల్లా నేడు వెనుకబడి పోయింది. ఈ పంట సాగుకు ఖర్చులు భారీగా పెరగడంతోపాటు తెగుళ్ల, వర్షాభావ పరిస్థితుల వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. నిన్న మొన్నటి దాకా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి మనదేశంతో పాటు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేవారు. ప్రస్తుతం ఏపీలోనే సన్నబియ్యం కొరతను తీర్చేందుకు అవసరమైన ఉత్పత్తి లేక ఉమ్మడి కర్నూలు జిల్లాల రైతులు వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి దాపురించింది. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు తోడు ప్రస్తుతం మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన రేట్లతో సామాన్యులకు పూట గడవడం కష్టంగా మారింది. ఈ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని, వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. సంవత్సర కాలంలోనే బియ్యం ధరలు 25 శాతం దాకా పెరిగిపోయాయి. ఆ రకం. ఈ రకం అనే తేడా లేకుండా అన్ని రకాల బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ఏపీలో ప్రజల రోజువారి ప్రధాన ఆహారం బియ్యమే. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రపంచంలోనే భారతదేశం చైనా దేశం తర్వాత సన్నబియ్యం ఉత్పత్తిలో రెండో అతి పెద్ద ఉత్పత్తిదారుగా గుర్తింపు పొందింది. గత నెల రోజుల్లోనే అన్ని రకాల బియ్యం ధరలు ఏడు శాతానికి పైగా పెరిగాయి. సగటున ఈ బియ్యం కిలో రూ.40ల నుంచి రూ.60కు పెరగడంతో వినియోగదారులు లబోదిబోమం టున్నారు. కొన్ని రోజులుగా బియ్యం మిల్లులు, రిటైల్ షాపులకు వినియోగదారులు బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు పరుగులు పెడుతున్నారు. ధరలు ఇంతగా పెరగడానికి కారణం.. సాగు తగ్గడమే. రైతుల్లో ఆసక్తి తగ్గింది. బియ్యం ధరలు పెరగడానికి ప్రధాన కారణంగా రైతుల్లో ఈ పంట సాగుపై ఆసక్తి తగ్గడమేనని వ్యవసాయశాఖ అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఖర్చులు విపరీతంగా పెరగడంతోపాటు వర్షాభావ పరిస్థితుల వల్ల ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ సంవత్సరం లక్ష హెక్టార్లకు ఈ పంట సాగు పరిమితమైపోయింది. సాధారణంగా ఎకరాకు 20 క్వింటాళ్లకు పైబడి దిగుబడి రావాల్సి ఉండగా.. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు, తెగుళ్ల వెంటాడటంతో పది క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు.

దొడ్డు బియ్యం బ్లాక్ మార్కెట్‌కు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లావు బియ్యాన్ని ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందిస్తోంది. అయితే ఈ బియ్యాన్ని వినియోగదారులు ఆహారంగా వాడడం లేదు. నూటికి 70 శాతం మందే ఈ బియ్యాన్ని బొరుగుల తయారీకి పక్క రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న దళారులకు కిలో బియ్యాన్ని రూ.10 ప్రకారం అమ్ముకుంటున్నారు. కర్నూలు నగరంలో వీధివీధికి ఇటువంటి దళారులు పెద్ద ఎత్తున పుట్టుకొస్తున్నారు. పాత నగరం, ఎస్టీబీసీ నగర్, వెంకటరమణ కాలనీ, కల్లూరు, తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున దళారులు అధికారులకు మామూళ్లు ఇచ్చుకుంటూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా పెంచుకుంటూ పోతున్నారు. ఈ పరిస్థితుల్లో చౌక బియ్యాన్ని అందించడంతోపాటు దళారుల పాలు కాకుండా అంక్షలు విధించడంతో పాటు సన్న బియ్యాన్ని సబ్సిడీతో అందించేందుకు చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

దుర్మార్గ పాలన అంతానికే పొత్తు

టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు



కర్నూలు(అర్బన్), మార్చి 10: వైసీపీ జగన్‌రెడ్డి నిరంకుశ, దుర్మార్గ పాలనను తుదముట్టించేందుకే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ నిరంకుశ, అప్రజాస్వామిక పాలనను అంతమొందించేందుకే పొత్తు ఏర్పాటైందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అయోమయంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను సీఎం జగన్ అప్పులమయంగా మార్చేశాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులు, బడుగులు, మైనార్టీలపై దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను ఏవిధంగా అణిచివేసిందో ఆ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి మాటల్లోనే విన్నామని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి అరాచకాల పాలన మరే ఇతర రాష్ట్రాల్లో లేదని, అందుకే వారిని మూడు పార్టీలు కలిసి ఇంటికి సాగనంపేందుకు పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల కోసం, రాష్ట్ర అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశాడన్నారు. అందుకే టీడీపీ ఏర్పాటై 42 సంవత్సరాలైనా ప్రజలు తమను ఆదరిస్తున్నారని తెలిపారు. అదే నమ్మకం, విశ్వాసంతోనే ఢిల్లీ బీజేపీ పెద్దలు పొత్తుల కోసం చంద్రబాబును ఆహ్వానించారన్నారు.

ఇంట్లో చోరీ

బంగారు, నగదు అపహరణ

నంద్యాల క్రైం, మార్చి 10 : నంద్యాల తాలుకా అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందమూరినగర్ టైలర్స్ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున ఓ ఇంట్లో చోరీ జరిగింది. తాలుకా పోలీసులు, బాధితుడి వివరాల మేరకు.. పాలిష్ బండలకు గ్రానైట్ పనిచేసే సోమశేఖర్ అనే వ్యక్తి ఇంట్లో నిద్రపోతున్నాడు. దొంగలు గదికి బయట గడియపెట్టి మరో గదిలోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న 10తులాల బంగారు నగలు, రూ.10వేల నగదు, గ్రానైట్ పనికి తెచ్చుకున్న రెండు మిషన్లను అపహరించారు. తెల్లవారుజామున కాలకృత్యాలకు లేచిన సోమశేఖర్ తన గది తలుపునకు బయట గడియపెట్టడంతో పగలగొట్టి వచ్చి చూసే సరికి చోరీ జరిగినట్లు నిర్ధారించుకున్నాడు. తాలుకా పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా పోలీసులు తెలిపారు.

క్యాన్సర్ హాస్పిటల్ ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల

11 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

కర్నూలు(హాస్పిటల్), మార్చి 10: కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించిన ఉద్యోగ ఖాళీల ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల చేసినట్లు కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. 14 కేటగిరీల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి జనవరి 29న నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత 10 కేటగిరీ అభ్యర్థుల ప్రొవిజనల్ లిస్టును కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రభుత్వ వెబ్‌సైట్లు Https//kurnool.ap.gov.in, https//nandyal.ap.gov.in, https//kurnoolmedicalcollege.ac.in లలో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులు తమ మెరిట్ లిస్టును వివరాలను సరి చూసుకోవాలన్నారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 11 నుంచి 13వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ప్రిన్సిపాల్ కర్నూలు మెడికల్ కాలేజీ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు.


టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా జి.నాగముని



కర్నూలు(లీగల్), మార్చి 10: టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా స్థానిక న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.నాగమునిని నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగముని మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆశయాల సాధనకు తాను కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి రాఘవేంద్ర స్వామి గురు వైభోత్సవాలు

- ఈ నెల 12న 403వ పట్టాభిషేకం
- 14న 429వ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు



మంత్రాలయం, మార్చి 10: మంత్రాలయ రాఘవేంద్రస్వామి గురు వైభోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు మఠం ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రినాథ్‌లు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 12న రాఘవేంద్రస్వామి 403వ పట్టాభిషేకం, 16న స్వామి 429వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. బంగారు సింహాసనంపై రాఘవేంద్రస్వామి బంగారు పాదుకలను అధిష్టించి బంగారు నాణేలు, ముత్యాలు, పుష్పాలతో అభిషేకం చేసి బంగారు రథంపై ఊరేగించనున్నారు. 16న రాఘవేంద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నైకి చెందిన నాగాహార సేవా ట్రస్టు వారు 500 మంది సంగీత విద్వాంసులచే ఏకదాటిగా నాదాహారం చేయనున్నారు. ఆరు రోజులుగా జరిగే ఉత్సవాల్లో వైద్య, విద్యసాంకేతిక, సామాజిక, వైజ్ఞానిక సంస్కృత, వేద విద్యలో సేవలు అందించిన వారికి పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల అవార్డులు ప్రదానం చేయనున్నారు.

నోడల్ ఆఫీసర్లకు శిక్షణ పూర్తి చేయండి: కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), మార్చి 10: అన్ని అంశాలకు సంబంధించి బుధవారంలోపు నియోజకవర్గాల నోడల్ ఆఫీసర్లకు శిక్షణ పూర్తి కావాలని కలెక్టర్ జి.సృజన అర్వోలు, నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఆదివారం అర్వోలు, నోడల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల నోడల్ అధికారులు జిల్లా నోడల్ అధికారులను కలిసి శిక్షణ తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి నామినేషన్, స్క్రూటిని, ఎంసీసీ తదితర అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అర్వోలను ఆదేశించారు. ఫ్యాయల్ స్టేషన్, లాగ్ బుక్ నిర్వహణ తదితర అన్ని అంశాలను మ్యాపింగ్, ట్రాన్స్‌పోర్టు మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుని నియోజకవర్గ కేంద్రాల్లో వాహనాలను సెక్టార్ ఆఫీసర్లకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, ఆదోని సబ్ కలెక్టర్ నారాయణశర్మ పాల్గొన్నారు.

అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీని నిర్మించాలి



ధర్నా చేస్తున్న నాయకులు

ఓర్వకల్లు, మార్చి 10: అబ్దుల్‌హక్ ఉర్దూ యూనివర్సిటీని వెంటనే నిర్మించాలని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ కోరారు. ఆదివారం మండలంలోని ఓర్వకల్లు సమీపాన ఉన్న అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో చేపట్టిన ఉర్దూ యూనివర్సిటీ ఎదుట టీడీపీ మైనార్టీ సెల్ నాయకులతో ధర్నా చేపట్టారు. యూనివర్సిటీకి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. చంద్రబాబు హయాంలో యూనివర్సిటీ కోసం 120 ఎకరాల స్థలం కేటాయించారని, వైసీపీ ప్రభుత్వం వచ్చి ఐదేళ్ల పాలనలో కనీసం నేటి వరకు ఏ ఒక్క పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జగన్ కట్టడాలను కూల్చడమే తప్ప.. నిర్మించడం లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రషీద్, ఖాజా, కరీముల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీతికి.. అవినీతికి జరిగే పోరాటం ఇది


బేతంచెర్లలో మాట్లాడుతున్న కోట్ల

- మంత్రి బుగ్గన అబద్ధాలు చెప్పడం తప్ప చేసిందేమీ లేదు
- కేంద్ర మాజీ మంత్రి, డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి

డోన్/బేతంచెర్ల, మార్చి 10: డోన్ నియోజకవర్గంలో నీతికి, అవినీతికి జరుగుతున్న పోరాటంలో ప్రజలు ధర్మం వైపే నిలిచి టీడీపీని గెలిపిస్తారని కేంద్ర మాజీ మంత్రి, డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం బేతంచెర్ల పట్టణంలో కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అంజనేయస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని మాజీ జడ్పీటీసీ బుగ్గన ప్రసన్నలక్ష్మి నివాసంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్లనాగయ్య, జిల్లా అధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడారు. మంత్రి బుగ్గన అబద్ధాలు చెప్పడం తప్ప డోన్ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. పిట్టకథలు చెబుతూ ప్రజలను మోసం చేయడం బుగ్గనకు అలవాటైపోయిందన్ని విమర్శించారు. మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. టీడీపీ హయాంలో వాటర్ గ్రిడ్ కింద డోన్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అవుకు రిజర్వాయరు నుంచి నీటిని అందించే పథకానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అయితే పేరు మార్పు చేసి గోరుకల్లు రిజర్వాయరు నుంచి డోన్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కొళాయిని ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తున్నట్లు అన్ని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బుగ్గనను ఎవరైనా ప్రశ్నిస్తే.. అక్రమ కేసులతో ప్రజలను బెదిరింపులకు గురి చేయడం సిగ్గు చేటన్నారు. డోన్ నియోజకవర్గ ప్రజలకు బుగ్గన చేసిన అభివృద్ధి ఏమీ లేదని, శిలాఫలకాల బోర్డులు మాత్రమే కనిపిస్తున్నాయని తెలిపారు. తన తండ్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండు సార్లు సీఎం పదవి చేపట్టి ప్రజలకు నిజాయితీగా సేవ చేశారన్నారు. డోన్ నియోజకవర్గంలో జరుగుతున్న ధర్మపోరాటంలో ప్రజలు టీడీపీని గెలిపిస్తారన్న నమ్మకం ఉందని కోట్ల ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, భీమేశ్వరరెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, సీనియర్ న్యాయవాది భాస్కర్‌రెడ్డి, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించాలి

- రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి


సంఘీభావ ప్రదర్శనలో మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల టౌన్, మార్చి 10: రాయలసీమలోని సాగునీటి నిర్మాణ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. కిసాన్ సంయుక్త మోర్చ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులు చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా సంఘీబావ ప్రదర్శనను నిర్వహించారు. ఆదివారం గాంధీ చౌక్ సెంటర్‌లో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సాగునీటి సాధన సమితి కార్యాలయం నుంచి ప్రదర్శనగా గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో సమానంగా రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాగునీటి నిర్మాణాలకు, సమానాభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అన్ని పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షుడు వైఎన్‌రెడ్డి, ఏర్వ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, ప్రజానంబంధాల కార్యదర్శి నెట్టూరి సుధాకర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

వైసీపీ పతనం ఖాయం

భవిష్యత్తుకు గ్యారెంటీలో గౌరు చరిత


19, 21 వార్డుల్లో బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీలో మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేస్తున్న గౌరు చరిత

కల్లూరు, మార్చి 10: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటుతో వైసీపీ పతనం ఖాయమైందని పాణ్యం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ 19వ వార్డు సోమిశెట్టినగర్, 21వ వార్డు సాయితేజ అపార్ట్‌మెంట్‌లో ఆమె శంఖారావం, బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబు అని వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ళు వెనక్కి వెళ్లిందని అన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని, టీడీపీ ప్రభుత్వం ఏర్పాటుతోనే రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్నూలు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, 19వ వార్డు ఇన్‌చార్జి ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, మాంద్ర నరేంద్రరెడ్డి, సీమ ప్రసాద్‌రెడ్డి, కిట్టు యాదవ్, 21వ వార్డు ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, వంగాల జనార్ధన్‌రెడ్డి, సుదాకర్, మాజీ ప్రభుత్వ న్యాయవాది నాగమణి, బాబురాజు, సువర్ణ, లలిత పాల్గొన్నారు.

కుందూ నదిలో మునిగి అక్కా తమ్ముడు మృతి



మృతి చెందిన ఇమాంబి, మస్తాన్

చాగలమర్రి, మార్చి 10: చాగలమర్రిలోని కూలూరు రహదారి సమీపం లోగల కుందూ నది నీటిలో పడి అక్కా, తమ్ముడు ఇమాంబి (28), మస్తాన్ (26) ఆదివారం మృతి చెందారు. అక్కా తమ్ముడు కలిసి శిరివెళ్ల మండలం యర్రగుంట్లలో ఓ స్వామి వద్దకు వెళ్లి అనంతరం ద్విచక్ర వాహనంలో ఇంటికి బయలుదేరారు. స్వామి వద్ద ప్రశ్న చెప్పించుకున్న అక్కా తమ్ముడు ఇంటికి వెళ్లక ముందే నది లేదా వాగులో స్నానం చేసి వెళ్లాలని అనుకున్నారు. ఇందులోభాగంగానే కూలూరు రహదారిలోని కుందూ నదిలోకి స్నానానికి వెళ్లగా నీట మునిగారు. నదీ సమీపంలో ఉన్న కొందరు గమనించి కేకలు వేశారు. ఈతగాళ్ల వచ్చి బయటకు తీసే లోపే వారు మృతి చెందారు. అక్కా, తమ్ముడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. కడప జిల్లా రాజపాలెం మండలం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన ఇమాంబికి భర్త, ఇద్దరు సంతానం ఉన్నారు. మస్తాన్‌కు భార్య కుమార్తె ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు వైద్యశాలకు తరలించారు. ఈ విషాద సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పాణ్యం, మార్చి, 10 : మండలంలోని గోనవరంకు చెందిన చిన్న మాదన్న (83) ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పాణ్యం పోలీసులు తెలిపారు. ఈనెల 8వ తేదీన విషపు గుళికలు మింగడంతో అపారస్మారక స్థితికి చేరాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య మూడు నెలల క్రితం మృతి చెందడంతో ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

కర్నూలు(కలెక్టరేట్), మార్చి 10: అర్హత కలిగిన అభ్యర్థులు అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌లో చేరేందుకు ఈ నెల 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆర్మీ రిక్రూట్‌మెంటు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. జనరల్ డ్యూటీ, టెక్నికల్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ తదితర పోస్టులకు జిల్లా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.

చంద్రబాబును విమర్శిస్తే పుట్టగతులుండవు

నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్


మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, మార్చి 10: టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శిస్తే పుట్టగతులుండవని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని హుశేనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అద్దంకిలో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబును విమర్శించడం సిగ్గు చేటన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదల కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లను తొలగించిన మహానుబావుడు జగనే అన్నారు. పేదల కోసం రంజాన్, సంక్రాంతి, క్రిస్మస్ కానుకలను ఇస్తుంటే.. వైసీపీ అధికారంలోకి రాగానే జగన్ వాటిని రద్దు చేయడంతో పేదలు పండుగలను కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో చంద్రబాబు గెలవడం తథ్యమన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తు కుదరడంతో జగన్ గుండెల్లో దడ పుట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్‌బాషా, వలి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి భజన పోటీలు



విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న దాత

ఓర్వకల్లు, మార్చి 10: బుగ్గ రామేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భ్రమరాంబ బుగ్గ రామేశ్వరస్వామి భజన మండలి అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భజన పోటీలు ఆదివారంతో ముగిశాయి. మొదటి విజేతగా బేతంచెర్ల మండలం మండ్లవానిపల్లె గ్రామానికి చెందిన సాయివీరా భజన మండలి ప్రథమ స్థానంలో నిలిచి రూ.25వేల నగదును దాత గంధం వెంకటేశ్వర్లు అందజేశారు. ద్వితీయ విజేతగా కందికాయపల్లె కృష్ణా భజన సంఘం రూ.20వేలు, తృతీయ విజేతగా ప్రొద్దుటూరు రాజమతంగి భజన మండలి నిలిచి రూ.15వేలు, నాలుగో విజేతగా పైపాలెం వీరాంజనేయ భజన మండలి రూ.10వేలు, 5వ విజేతగా శంకరాపురం వెంకటేశ్వర భజన మండలి రూ.9వేలు, 6వ విజేతగా లక్ష్మింపల్లె శివరామాంజనేయ భజన మండలి రూ.8వేల నగదు దక్కించుకున్నాయి. 7వ విజేతగా బ్రాహ్మణపల్లి రామాంజనేయ భజన మండలి రూ.7వేలు, 8వ విజేతగా అల్లినగరం సీతారామంజనేయ భజన మండలి రూ.6వేలు, 9వ విజేతగా మండ్లవానిపల్లి రామాంజనేయ భజన మండలి రూ.5వేలు, 10వ విజేతగా పుల్లగుమ్మి సాయిశివ భజన మండలి నిలవడంతో రూ.4 వేలు, 11వ విజేతగా ఖాజీపేట సుంకులాపరమేశ్వరి భజన మండలి రూ.3వేలు, 12వ విజేతగా ప్రొద్దుటూరు వీరబ్రహ్మేంద్ర స్వామి భజన మండలి నిలిచి రూ.2వేల నగదు దక్కించుకున్నాయి. విజేతలకు దాతలు నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆకుల మహేష్, కల్లె లక్ష్మీనరసింహశర్మ వ్యవహరించారు.

కురవలకు టికెట్లు ఇవ్వని వైసీపీని ఓడిస్తాం



మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు(అర్బన్), మార్చి 10: జిల్లాలో మదాసి, మదారి కురువ సామాజిక వర్గానికి టికెట్లు కేటాయించని వైసీపీని ఓడిస్తామని కురువ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రవికుమార్ హెచ్చరించారు. ఆదివారం నగరంలోని బీసీ భవన్‌లో జేఏసీ వైస్ చైర్మన్ కే బలరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల ఓటర్లు కలిగిన అతిపెద్ద సామాజిక వర్గానికి వైసీపీ ఒక్కసీటు కూడ కేటాయించకపోవడం దారుణమన్నారు. నా ఎస్సీనా బీసీ అని చెప్పుకునే పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా వెనుకబడిన కురువ సామాజిక వర్గాన్ని ఆదుకోవాల్సింది పోయి నిర్లక్ష్యం చేయడం పార్టీ ఓటమికి దారి తీసే పరిస్థితి ఉందన్నారు. ఈసమావేశంలో నాయకులు బలరాం, మహేంద్ర, తిరుమలేష్, శివయ్య, మురళి, సుధాకర్, మద్దిలేటి, రాజు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఎస్వీ మోహన్‌రెడ్డి!

త్వరలో అధికారిక ప్రకటన

కర్నూలు(న్యూసిటీ), మార్చి 10: కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డికి వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడు బీవై.రామయ్య కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా వెళ్లనున్న నేపథ్యంలో ఎస్వీ మోహన్‌రెడ్డికి బాధ్యతలు ఇవ్వనున్నట్లు సమాచారం. త్వరలో అధికారికంగా ప్రకటన వెలువడనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల సమయంలో జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఎస్వీ మోహన్‌రెడ్డికి ఇవ్వడం ఆ పార్టీకి కలిసి వస్తుందా అనే అంశంపై పలువురు చర్చించుకుంటున్నారు.

ఆంజనేయ స్వామికి అమావాస్య పూజలు



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఓర్వకల్లు, మార్చి 10: మండలంలోని కొమ్ముచెరువు, కాల్వ బైరాపురం గ్రామాల్లో వెలసిన ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం అమావాస్య పర్వదినం పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి ఆకుపూజలు, అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరిపారు. కొమ్ముచెరువు ఆంజనేయస్వామి ఆలయానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ఆకు పూజలు, అమ్మవారికి కుంకుమార్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ముగిసిన గురుకుల పరీక్షలు

సి.బెళగల్, మార్చి 10: మండల కేంద్రంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చేరడానికి 2024, 2025 విద్యాసంవత్సరానికి 1012 మంది హాల్‌టికెట్లు మంజూరు కాగా, 73 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం 524 మంది హాల్ టికెట్లు మంజూరు చేయగా 49 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల పరిశీలకులుగా ఆదాంబాషా, బలరాముడు వ్యవహరించారు. అలాగే ఎస్ఐ తిమ్మారెడ్డి, ఏఎస్ఐ నాగన్న, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

శివనామస్మరణతో మార్మోగిన కాల్వబుగ్గ

- భక్త జనసందోహం నడుమ రథోత్సవం
- భారీగా పోలీసు బందోబస్తు

ఓర్వకల్లు, మార్చి 10: మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాల్వబుగ్గ రామేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రథోత్సవం ముందుకు సాగుతుండగా భక్తుల కోలాటాలు, సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలు కొనసాగాయి. శివనామస్మరణతో క్షేత్ర పరిసరాలన్నీ మార్మోగాయి. రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆలయ ఈఓ డీఆర్‌కేవీ ప్రసాద్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. రథానికి డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి పుష్పాలంకరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణ శర్మ, కల్లె లక్ష్మీనరసింహశర్మలు రథోత్సవం క్రతువును ముగించారు. దాత కాకి రామకృష్ణ, హనుమంతరావు అధ్వర్యంలో నిర్వహించిన చిన్నకాశీం చెక్క భజన బృందం గురువు కందికాయపల్లె చంటి, షేక్షా, శ్రీకాంత్ అధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చేసిన చెక్కభజన, జానపద పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. వీటిని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ విజయశేఖర్ ఆదేశాల మేరకు కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రాజారెడ్డి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కాల్వబుగ్గ చైర్మన్లు చంద్రపెద్దస్వామి, రమణారెడ్డి, గుర్రాల చెన్నారెడ్డి, జడ్పీటీసీ రంగనాథగౌడు, ఎంపీపీ తిప్పన్న, ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు ఉప్పలపాటి రామక్రిష్ణ, నాగరాజు, మహేశ్వరప్ప, ఆకుల రాజేష్, కాల్వ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ నాగిరెడ్డి, టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి, నాయకులు వెంగన్న, నాగతిరుపాలు, మహేశ్వరరెడ్డి, భక్తులు పాలకొలను వేణుగోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



కాల్వబుగ్గలో నందికోల సేవ నిర్వహిస్తున్న కళాకారులు



నన్నూరులో రథాన్ని లాగుతున్న భక్తులు

- **నన్నూరులో వైభవంగా నాగేశ్వరస్వామి రథోత్సవం:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండలంలోని నన్నూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం నాగేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథంపై ఉత్సవ మూర్తులను అధిష్టించారు. ఈ రథత్స వంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఓం నమశ్శివాయ అంటూ పరవశించిపోతూ గ్రామంలోని నాగేశ్వరస్వామి ఆలయం వద్దకు రథాన్ని ఊరేగించారు. నాగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మసీదులను రాజకీయ వేదికలుగా మార్చొద్దు

- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరరత్
- టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



టీడీపీలో చేరిన వారితో టీజీ భరత్

కర్నూలు(అర్బన్), మార్చి 10: నగరంలోని కొందరు రాజకీయ నాయకులు మసీదులను రాజకీయ వేదికలుగా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్యఇన్‌లో 5వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు బేగ్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో కీలక వ్యక్తిగా ఉంటున్న ఈయన తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ బేగ్ రాకతో ఆ ప్రాంతంలో టీడీపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పార్టీలో చేరిన వారంతా రానున్న 40 రోజులు కష్టపడాలని సూచించారు. కర్నూలులో ఫ్యాక్టరీలు తీసుకొచ్చి యువతకు మంచి భవిష్యత్ అందిస్తామన్నారు. ఇక రంజాన్ మాసాన్ని ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఇదే సమయంలో పలువురు స్వార్థ పరులు మసీదుల్లో రాజకీయాలు చేసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన కర్నూలు ఇన్‌చార్జి అర్షద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటే బెల్టుల ప్రదానం

కర్నూలు(స్పోర్ట్స్), మార్చి 10: స్థానిక కిడ్స్ వరల్డ్ హాలులో జిల్లా కరాటే అసోసియేషన్ అధ్వర్యంలో క్రీడాకారులు బెల్టు ప్రదానం కార్యక్రమం జరి గింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు హాజరై కరాటే క్రీడాకారులకు బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కోలా ప్రతాప్, మాస్టర్ ప్రణీత్ పాల్గొన్నారు.

ముగిసిన పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలు



అనంతపురం జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

కర్నూలు(స్పోర్ట్స్), మార్చి 10: 52వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పురుషుల చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీల్లో అనంతపురం జట్టు చాంపియన్‌గా నిలవగా.. రెండో స్థానంలో పశ్చిమ గోదావరి జట్టు, మూడో స్థానంలో కర్నూలు జట్టు నిలిచింది. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డా.బి.శంకర్‌శర్మ విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల నిర్వహణ కష్టతరమైనప్పటికీ ఇష్టంతో నిర్వహకులు చేపట్టి విజయవంతంగా చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.శ్రీనివాసులు, జిల్లాఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, వివిధ జిల్లాల క్రీడా సంఘాల ప్రతినిధులు లక్ష్మణ్, చంద్రశేఖర్‌రావు, మహబూబ్‌బాషా, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ప్రతినిధులు సువర్ణ, గంగాదర్, కొండేపోగు సుంకన్న పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: గౌరు చరిత

కల్లూరు, మార్చి 10: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మాధవీ నగర్‌లోని గౌరు నివాసం కల్లూరు అర్బన్ వార్డులు, ఓర్వకల్లు మండలానికి చెందిన పలువురు గౌరు దంపతుల సమక్షంలో టీడీపీలో చేరగా కండువాలు కప్పివారిని పార్టీలోకి ఆహ్వానించారు.

- **31వ వార్డులో:** కల్లూరు అర్బన్ 31వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు కె.శ్రీనివాసరావు, పుల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఆదివారం పార్టీలో చేరిన వారిలో నజీర్, మోయిన్, సలీం, ఖలీల్, జాఫర్‌లకు గౌరు వెంకటరెడ్డి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
- **33వ వార్డులో:** కల్లూరు అర్బన్ 33వ వార్డుకు చెందిన కాంట్రాక్టర్ తెలు గు రమేష్‌తోపాటు వంద కుటుంబాలు కల్లూరు సింగిల్‌విండో మాజీ అధ్య క్షుడు ఎన్‌వి.రామకృష్ణ అధ్వర్యంలో గౌరు వెంకటరెడ్డి సమక్షంలో ఆదివారం టీడీపీలో చేరారు.

గౌరు సమక్షంలో టీడీపీలో చేరిక: ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడకు చెందిన మైనారిటీ నాయకుడు బషీర్ ఆధ్వర్యంలో గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఆదివారం గౌరు నివాసంలో పార్టీలో చేరిన మహబూబ్‌బాషా, వెంకటరమణ, అలిపేర్, వడ్డె బత్తుల షేషన్న, వెంకటరమణ, గానిగ సుబ్బ య్య, మద్దయ్య, షేక్షావలి, బోయ రాముడులకు కండువాలు వేసి గౌరు పార్టీలోకి ఆహ్వానించారు.



టీడీపీలో చేరిన వారితో గౌరు వెంకటరెడ్డి

- **టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: గౌరు చరిత**

టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతాసురేష్ అధ్వర్యంలో చేపట్టిన జెండా ఆవిష్కరణ, ర్యాలీ కార్యక్రమానికి గౌరుచరిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఈవీ రమణ, రంగస్వామిరెడ్డి, జిలానీ, ఈవీ శ్రీకాంత్, జనసేన నాయకుడు సుబ్బయ్య, రాజు, రాకేష్‌కుమార్, శ్రీమాన్, నరసింహ, కిట్టయ్య, వరప్రసాద్, సుధాకర్, తడకనపల్లె సలాం, షబ్బీర్ పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

కర్నూలు(కల్చరల్), మార్చి 10: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యా సంస్థల అధినేతలు డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి, జి.పుల్లయ్య, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో, కర్నూలులోని నటరాజ నృత్య కళామందిరం సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి, జి. పుల్లయ్య, పత్తి ఓబులయ్య జ్యోతి ప్రజ్వలన చేసి, నటరాజ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ ప్రగతికి విద్యావంతులైన మహిళలు మరింత కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఎస్ విజయలక్ష్మమ్మ, వీహెచ్‌ఎస్ పల్లవి, ఆర్ మమత, వి.రాధిక, కే విజయలక్ష్మి, జెస్సీ మణి, సి.ప్రసూన, ఎం.శ్రీదేవి, డాక్టర్ ఎం.వెంకటలక్ష్మమ్మ, జి. నాగమణి, డాక్టర్ ఎం.పామీదాబేగం, పి.రిజ్వాన్ ఖాతూన్, ఏఎస్ఐ జి. విజయ కిరణ్, సామాజిక రంగంలో కృషి చేస్తున్న ఎన్ బిందుషా, విజా హితేషా, లక్ష్మీసుజాత, జి. శ్రీదేవి, ఆశ్రమ నిర్వాహకులు టి.ఇందిర, ఎస్ సావిత్రమ్మ, ఆటోడ్రైవర్ జి. రంగమ్మ, గాయని సుధారాణి, వైద్యురాలు డాక్టర్ సుల్తానాలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళా మందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ కరీముల్లా, ఎపీఎస్పీ డీఎస్పీ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

రాయల మహిళా సమాఖ్య అధ్వర్యంలో..: రాయల మహిళా సమాఖ్య (ఆర్ఎంఎస్) అధ్వర్యంలో నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత శ్రీకృష్ణ దేవరాయల చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ కుల్లాయప్ప, కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, మల్లికార్జున మూర్తి, ఆర్ఎంఎస్ మహిళా ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఇందులో భాగంగా మహిళలకు అంత్యాక్షరి, పాటల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు జ్ఞాపికలు అందజేసి, శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంఎస్ అడ్మిన్లు సుజాత, బ్రాహ్మణి, సుధా, వర్షిణి, నవిత, కగవాహిని, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



మహిళలను సత్కరిస్తున్న కేవీ సుబ్బారెడ్డి, జి.పుల్లయ్య, పత్తి ఓబులయ్య

ప్రధాన పట్టణాలకు రైళ్లు నడపాలి

కర్నూలు(న్యూసిటీ), మార్చి 10: కర్నూలు నుంచి రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు రైళ్లు నడపాలని, మహబూబ్‌నగర్ నుంచి డోన్ వరకు రైల్వే డబ్లింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రధాన వక్తలు డిమాండ్ చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి అధ్యక్షతన బీఏఎస్ కల్యాణ మండపంలో న్యాయవాదులు, వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులతో చర్చా గోష్ఠి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రైల్వే గూడ్ షెడ్‌ను దుపాడు దగ్గరలోకి మార్చాలన్నారు. రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య మాట్లాడుతూ విజయవాడ, విశాఖపట్టణాలకు రైల్వే రవాణా సౌకర్యం పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్ర చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజల రైల్వే ప్రయాణ అవసరాలను గుర్తించి పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. పంచలింగాలలో నిర్మి స్తున్న వాగన్ వర్క్ షాప్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు రామచంద్రారెడ్డి, బ్రహ్మయ్య, ఎస్.లక్ష్మణ్, న్యాయవాది రాము, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయకుమార్‌రెడ్డి

వైసీపీని ఇంటికి సాగనంపుదాం



మాట్లాడుతున్న రవీంద్రగౌడ్

కర్నూలు(రూరల్), మార్చి 10: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపుదామని కోడుమూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ప్రజలకు పిలుపునిచ్చారు. కర్నూలు రూరల్ మండలం నూతనపల్లెలో ఆదివారం ఆయన పర్యటించారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన స్థానికులకు వివరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ నాయకులు అయ్య స్వామి, రవి, వినోద్, బాలమద్దయ్య, రోశప్ప, బాలస్వామి, విజయుడు, జమ్మన్న, నాగేష, రంగప్రసాద్, స్వాములు, బుజ్జిలు, సయ్యద్, నూర్‌బాషా, సర్దార్ పాల్గొన్నారు.

- కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గెలుపునకు కృషి చేయాలని కోడుమూరు మండల ప్రధాన కార్యదర్శి రవీంద్రగౌడ్ అన్నారు. ఆదివారం కోడుమూరు పట్టణం నుంచి యువకులు వాహనాలతో ర్యాలీగా వచ్చి కర్నూలులో టీడీపీ సీనియర్ నేత ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డిని కలిసి ఆయన బలపరిచిన బొగ్గుల దస్తగిరికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం కోడుమూరు పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కొందరు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రాజశేఖర్, రాజు, సురేష్ నాయుడు, నాయుడు, రామకృష్ణ, కురువ పరమేష్, షబ్బీర్, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, ఆలీబాషా, తిరుమలనాయుడు, మహిళలు ఉన్నారు.

సి.బెళగల్: మండలంలోని కొత్తకోట గ్రామంలో ఆదివారం కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. ఆయన వెంట బాషా, రాజు, బాస్కర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయండి

కర్నూలు(న్యూసిటీ), మార్చి 10: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అధ్వర్యంలో ఈనెల 15న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో సదస్సు పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా కారుమంచి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకుల నిర్లక్ష్యం, యువత కర్తవ్యం అనే అంశంపై సీఆర్ భవన్‌లో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6100 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు బీసన్న, శ్రీరాములు, ఉపాధ్యక్షుడు రాజీవ్, చంటి, ముని స్వామి పాల్గొన్నారు.

కురువలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 10: కురువలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి కె.రంగస్వామి, నందికొట్కూరు మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు ఆదివారం కలిసి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కురువలు 4 లక్షల ఓటర్లుకు పైగా ఉన్నారన్నారు. వైసీపీ కురువలకు ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.

తైక్వాండోతో ఆత్మరక్షణ

కర్నూలు(కల్చరల్), మార్చి 10: విద్యార్థుల ఆత్మరక్షణకు తైక్వాండో అవసరమని నగరూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు, టీడీపీ నేత ఎన్ శమంతకమణి అన్నారు. ఆదివారం నరసింహారెడ్డి నగర్‌లోని ఆమె కార్యాలయంలో తైక్వాండో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమం నిర్వహించి, పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, బెల్ట్ గ్రేడింగ్ పొందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గోదా గోకులంలో ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

కర్నూలు(కల్చరల్), మార్చి 10: నగర శివారులోని గోదా రంగనాథస్వామి వారి దేవస్థానం (గోదాగోకులం)లో దేవస్థానం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ఈనెల 18 వరకు నిర్వహిస్తున్నట్లు అష్టాక్షరీ పీఠం పీఠాధిపతి త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ, త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ సీయర్ స్వామిజీ, గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త, మేనేజింగ్ ట్రస్టీ వల్లెర్ల నాగరాజు తెలిపారు. ఆదివారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేడుకలకు ఈనెల 13న త్రిదండి చిన్నజీయర్ స్వామి విచ్చేసి రెండు రోజులపాటూ భక్తులకు ప్రవచన బోధన చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో గోకులం కమిటీ సభ్యులు పాలాది సుబ్ర హ్మణ్యం, పి. బాలసుధాకర్, ఇల్లూరి రామయ్య, భూమా కృష్ణమోహన్, వేముల రవిప్రకాశ్, ఎం. భూపాల్‌రెడ్డి, ఎస్‌యూ మహేశ్వరరెడ్డి, వీపీ సుబ్రహ్మణ్యం, టి. శ్రీనాథ్, ఇ. పుల్లయ్య పాల్గొన్నారు.

నేడు గాల్వాల్యూమ్ పైకప్పు షెడ్డు ప్రారంభం

కర్నూలు(అగ్రికల్చర్), మార్చి 10: కర్నూలు మార్కెట్ యార్డులో నేడు గాల్వాల్యూమ్ పైకప్పు షెడ్డును ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభిస్తారని సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గోవిందు ఆదివారం తెలిపారు. ఇటీవల మార్కెటింగ్ శాఖ కమిషనర్ ప్రద్యుమ్న యార్డులో పర్యటించినప్పుడు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గౌరవ చైర్మన్ కాటసాని రాంభూపాల్ రెడ్డి గాల్వాల్యూమ్ పైకప్పు షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గోవిందు తెలిపారు. కమిషనర్ మంజూరు చేసిన రూ.6 కోట్ల నిధులతో గాల్వాల్యూమ్ పైకప్పుషెడ్డు పూర్తి చేశామని సెక్రటరీ తెలిపారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు
● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఆదోని (అగ్రికల్చర్), మార్చి 10: నైపుణ్యత కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలని టీడీపీ మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, ఒకటవ వార్డు ఇన్‌చార్జి వెంకటేష్ అన్నారు. ఆదివారం శివరాత్రిని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్‌లో విజేతలైన జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతగా జేఎంఆర్ క్రికెట్ జట్టు, ద్వితీయ స్థానంలో డిసైకర్ జట్టు, మూడో స్థానంలో ఎన్ఎస్ గౌడ్ జట్టు విజేతలుగా నిలిచాయి. టీడీపీ యువ నాయకుడు మారుతి నాయుడు, బత్తిన కుబేర్నాథ్, సిద్ధార్థ నాయుడు విజేతలైన జట్లకు నగదుతోపాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు వీరేష్, జయరాం వెంకటేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

కిటకిటలాడిన దేవరగట్టు, ఎల్లార్తి దర్గా

హొళగుంద, మార్చి 10: జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి దేవాలయం, ఎల్లార్తి షేక్షావలి షాషావలి సాహెబ్ దర్గాలు ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

ఆదోని (అగ్రికల్చర్), మార్చి 10: సావిత్రిబాయి పూలే నేటి మహిళలకే ఆదర్శమని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు అన్నారు. ఆదివారం సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల కోసమే కాకుండా, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. ఆమెని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషన్న, శేక్షావలి, రాముడు, వీరభద్ర, రామాంజనేయులు, మల్లేశ్వరప్ప, సోమశేఖర్, నల్లారెడ్డి, ప్రకాష్, కత్తి ప్రసాద్, కళ్యాణ్ పాల్గొన్నారు.

వేతన వెతలు

● రెండు నెలలుగా అర్ధాకలితో విధులు
● ఆర్థిక ఇబ్బందుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు
● బడ్జెట్ లేదంటూ చేతులెత్తేసిన అధికారులు



ఆలూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం

ఆలూరు, మార్చి 10: రాష్ట్రంలో ఏపీ సమగ్ర శిక్ష పరిధిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాకే ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు చెల్లించండి అంటూ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్న మాటలివి. క్షేత్రస్థాయిలో చూస్తే ఉద్యోగులు వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

● అప్కాస్‌తో ప్రయోజనం ఏమిటి?

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు చేకూరుస్తామని, ఒకటో తేదీ వేతనాలు అందించేందుకు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ (ఆప్కాస్)ను ఏర్పాటు చేసినా ఎవ్వరికీ సకాలంలో వేతనాలు చెల్లించింది లేదని కాంట్రాక్టు ఉద్యోగులు మండిపడుతున్నారు.

● బడ్జెట్ లేదని..

సమగ్ర శిక్ష పరిధిలో జిల్లాల్లో కస్తూర్బా గాంధీ పాఠశాలలు, మోడల్ గర్ల్స్ హాస్టల్స్ ఎంఆర్‌సీ భవన్, భవిత భవన్‌లో దాదాపుగా 3 వేలకు పైగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. వీరందరికీ బడ్జెట్ లేదంటూ, రెండు నెలలు గడచినా వేతనాలు పడలేదు. ఉన్నత అధికారులను అడిగితే బడ్జెట్ లేదంటూ చేతులెత్తేశారు. దీంతో ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. వేతనాలు రాకపోవడంతో ఇంటి అద్దె, కుటుంబ పోషణ భారంగా మారిందని చిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు మంజూరు చేయాలి



చాలిచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నాం. పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు తక్షణమే మంజూరు చేయాలి. వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

- రఫీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు

బడ్జెట్ లేకపోవడం వల్లే వేతనాలు ఆలస్యం

ప్రభుత్వం నుంచి బడ్జెట్ రానందున సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెండు నెలలుగా వేతనాలు మంజూరు కాలేదు. బడ్జెట్ వచ్చిన వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లిస్తాం.

- విజయ కుమారి, అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కర్నూలు

వైసీపీని తరిమికొట్టండి : మాజీ ఎమ్మెల్యే బీవీ

● 300 మంది యువకులు టీడీపీలో చేరిక

ఎమ్మిగనూరు, మార్చి10: అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన వైసీపీని జరగబోయే ఎన్నికల్లో తరిమి కొట్టలని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 300 మంది యువకులు ఆర్పీఎస్ఎఫ్ నాయకులు షాహీద్ అఫ్రీద్, ఆర్‌యూఎస్ఎఫ్ నాయకులు రఘునాథ్ ఆధ్వర్యంలో యువకులు టీడీపీలో చేరారు. వీరిని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఎన్నికలకు ముందు జగన్ అనేక వాగ్దానాలు చేశారన్నారు. ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.38లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం భర్తి చేయలేదని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాన్నారు. బాబు వస్తేనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు ఉసేన్ పీరా, తురేగల్ నజీర్, ఆయా సంఘాల నాయకులు రహిమాన్, వీరేస్, వినయ్, నరసింహ, అజయ్, నత్య, నవీన్, సూర్య, శ్రీపాద, వంశీలు పాల్గొన్నారు.


బీవీ సమక్షంలో టీడీపీలో చేరుతున్న యువకులు

అలాగే 10వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బీవీ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ కౌన్సిలర్ జీఏ సలాం, మాజీ మున్సిపల్ వైఎస్ చైర్మన్ కొండయ్య చౌదరి, కౌన్సిలర్లు రామదాసు గౌడ్, దయాసాగర్, నాయకులు జహంగీర్, తురేగల్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి : కేఈ


దూదేకొండ గ్రామస్థులతో మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు

పత్తికొండ , మార్చి 10 : చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు అన్నారు. బాబుష్యూరిటీ భవిష్యత్‌గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పత్తికొండ మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలో ఆయన పర్యటించి ప్రజలకు టీడీపీ మినీమేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, స్వయంఉపాధి అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి ఎన్నో పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అవినీతి వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పి గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు గ్రామ నాయకులు ఉన్నారు.

బాబును సీఎం చేయడమే లక్ష్యం : వీరభద్రగౌడ్


వీరభద్ర గౌడ్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఆలూరు, మార్చి 10: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చెయ్యడమే తమ లక్ష్యమని ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఆదివారం ఆలూరులోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్లారని విమర్శించారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్న ఒక చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. ప్రతి కార్యకర్త రానున్న ఎన్నికల్లో సైనికుడిలా పని చేసి టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

వేర్వేరు అగ్ని ప్రమాదాల్లో రూ.4 లక్షల ఆస్తి నష్టం

జిల్లాలోని మంత్రాలయం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల ప్రాంతాల్లో ఆదివారం జరిగిన వేర్వేరు అగ్ని ప్రమాదాల్లో నాలుగు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లింది.

రచ్చుమర్రిలో గ్రాసం, ట్రాక్టర్ ఇంజన్ దగ్ధం

మంత్రాలయం, మార్చి 10: మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో బూదూరు గ్రామానికి వేళ్లే దారిలో ఉన్న కోసిగి తిక్కయ్య జొన్నచొప్ప గ్రాసం అగ్నికి దగ్ధం కాగా.. తమ్ముడైన కోసిగి ఉరుకుందుకు చెందిన ట్రాక్టర్ ఇంజన్ ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని అగ్నికి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్థులు మంటలను ఆర్పేసి పక్కనే ఉన్న గడ్డివాములకు వ్యాప్తి చెందకుండా ఆర్పేశారు. వీటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. మాధవరం ఎస్ఐ క్రిష్ణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని గ్రాసాన్ని, కాలిపోయిన ట్రాక్టర్ ఇంజన్‌ను పరిశీలించారు.

గుడిసె దగ్ధం - రూ. లక్ష ఆస్తి నష్టం

ఎమ్మిగనూరుటౌన్ : పట్టణంలోని 10వ వార్డులో శనివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగి మాలినమ్మ అనే వృద్ధురాలి గుడిసె దగ్ధమైంది. అగ్నిప్రమాదంలో గుడిసెలోని వస్తువులన్ని కాలి బూడిదయ్యాయి.దీంతో దాదాపు రూ. లక్షకు పైగా వాటిల్లినట్లు బాధితురాలు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జయనాగేశర రెడ్డి బాధితురాలు మాలినమ్మను కలిసి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజే శారు. ప్రభుత్వం మాలినమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే టీడీపీ నాయకులు మాచాని సోంనాథ్ మాలినమ్మను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక మాలినమ్మను కలిసి సాయం అందజేశారు.

రూ. 2లక్షల విలువైన గ్రాసం బుగ్గిపాలు

గోనెగండ్ల : వేముగోడు గ్రామ ప్రధాన రహదారి పక్కనే ఉన్న గడ్డి వాములకు శనివారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని చాకలి మందకల్లుకు చెందిన రూ. 2 లక్షల విలువ చేసే వరి, వేరుశనగ, కొర్ర గడ్డి వాములు దగ్ధమయ్యాయి. అనంతరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసింది. రైతు తన పశువులకు గ్రాసం ఎక్కడి నుంచి తేవాలని కన్నీరు పెట్టారు. రైతు బాధను తెలుసుకున్న గ్రామస్థులు తమకు తోచినంత గ్రాసం ఇచ్చారు. అలాగే మరి కొందరు కొంత నగదును కూడా అందజేశారు. విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు డాక్టర్ సోమనాథ్, మాజీ ఎంపీపీ కృష్ణా రెడ్డి బాధిత రైతుకు రూ. 60 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకోత్సవం


పల్లకోత్సవంలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి

కౌతాళం, మార్చి 10: మండల పరిధిలోని ఎరిగేరిలోని కొండల్లో వెలసిన పులిగట్టు ఆంజనేయ స్వామి పల్లకోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండువగా సాగింది. ప్రతి ఏడాది మాదిరిగానే శివరాత్రి పర్వదినం తరువాత అమావాస్య రోజున స్వామి వారి పల్లకి కొండ నుంచి గ్రామంలోకి చేరుతుంది. ఈ పల్లకి ఉత్సవంను అధిక సంఖ్యలో భక్తులు తిలకించారు. అంతకు ముందు కొండలో ఉన్న అంజనేయస్వామిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి మండల టీడీపీ నాయకులతో కలసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారి పల్లకోత్సవంలో పాల్గొని స్వామి వారి పల్లకిని మోశారు. వీరి వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, టీడీపీ రైతు సంఘం రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు ఆడివప్పగౌడ్, వెంకటపతిరాజు టీడీపీ నాయకులు బసవరాజు, సిద్ధు, రాజానందు, కురుగోడు, నాగేష్, రంగస్వామి, వీరేష్, సాల్మాన్ రాజు ఉన్నారు.

టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్



పత్తికొండ, మార్చి 10 : తెలుగుదేశం లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పత్తికొండకు చెందిన న్యాయవాది కలమడి సురేష్‌ను పార్టీ నియమించింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడు లీగల్‌సెల్ రాష్ట్ర కమిటీకి ఏడుగురు అదనపు సభ్యులను ప్రకటించారు. కర్నూలు జిల్లాకు చెందిన న్యాయవాది సురేష్‌ను లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటించారు. ఎన్టీ రామారావు ఫ్యాన్స్‌గా కాలేజీ రోజుల నుంచి పని చేయడంతోపాటు టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి సేవలు అందిస్తూ సురేష్ పత్తికొండలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తనపై నమ్మకం ఉంచి లీగల్‌సెల్ రాష్ట్ర కమిటీలో అవకాశం ఇచ్చిన అధినేత చంద్రబాబు, పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పత్తికొండ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

సురేష్‌కు సత్కారం

పత్తికొండ టౌన్ : సీనియర్ న్యాయవాది సురేష్‌ను ఆదివారం పత్తికొండలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందోలి తిరుపాల్ మాదిగ, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు, టీడీపీ నాయకులు చల్లా రవికుమార్, సురేష్‌ను తోటి న్యాయవాదులు కృష్ణయ్య, రంగస్వామి, మల్లికార్జున, వాసుదేవ నాయుడు, హరిక్రిష్ణ, అరుణ్, తదితరులు శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

40 బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం

● అధికార పార్టీ నేతతో సహా మరో వ్యక్తి అరెస్టు?

ఆదోని, మార్చి 10: కర్ణాటక రాష్ట్రం నుంచి వాహనం ద్వారా 40 బాక్సులు అక్రమ మద్యాన్ని ఆదోనికి తరలిస్తుండగా మార్గమధ్యలో సెబ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ ఆదివారం విలేకరులు సమక్షంలో వివరాలు వెల్లడించారు. శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు అర్ధరాత్రి దాటాక ఆదోని మండలం కడితోట గ్రామం దగ్గర వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ఓ వాహనం నిలపకుండా వేగంగా వెళ్లిపోయిందని, అనుమానంతో సెబ్ అధికారులు ఆ వాహనాన్ని (ఏపీ28ఏఆర్4579) వెంబడించారని తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా 40 బాక్సుల కర్ణాటక మద్యం గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక మద్యాన్ని సరఫరా చేస్తున్న నడిహూర క్యాంపుకు చెందిన చిదానందతో పాటు ఆదోని మండలం అరెకల్లు గ్రామానికి చెందిన నరసయ్యను అరెస్టు చేసినట్లు తెలిపారు.

అధికార పార్టీ నాయకుడిని తప్పించేందుకు ప్రయత్నాలు

కర్ణాటక మద్యం అక్రమ రవాణాలో కీలకంగా వ్యవహరిస్తున్న అధికార పార్టీకి చెందిన నాయకుడు పట్టుబడినట్లు తెలిసింది. ఎలాగైనా సదరు వ్యక్తిని తప్పించేందుకు స్థానికంగా ఓ అధికార పార్టీ నాయకుడు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై సెబ్ ఇన్‌స్పెక్టర్ విన్నీ లతను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా.. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని, మాకు ఎలాంటి ఒత్తిళ్లు రాలేదని అన్నారు. ఇందులో ఎవరెవరి పాత్ర ఉందో. వారందరినీ విచారించి బాధ్యులైన వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

● వరల్డ్ సాలే ఫౌండేషన్ ఫౌండర్ విజయ వక్తే

ఆదోని టౌన్, మార్చి 10: మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించడం ఎంతో అవసరమని, మహిళల పురభివృద్ధితోనే ఆ కుటుంబం అభివృద్ధి చెందే అవకాశం ఉందని వరల్డ్ సాలే ఫౌండేషన్ ఫౌండర్ విజయ వక్తే (ముంబై) అన్నారు. అంబాభవాని దేవాలయ ప్రాంగణంలోని మినీ కల్యాణ మంటపంలో ఆదివారం జరిగిన స్వకులసాలీ అంకిని దశాంకిని మహిళ మండలి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు కలిసికట్టుగా కో-ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసుకోవడంతో ఆర్థికంగా బలపడటానికి అవకాశం ఉందని, సొసైటీ ఏర్పాటుకు తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. స్థానిక వార్డు కౌన్సిలర్ సాకరే మహేశ్వరి, అంబాభవాని దేవాలయ ధర్మకర్త సాకరే గోపి, కార్యవర్గ సభ్యులు సాకరే సుధ, సాకరే నాగజ్యోతి, రసాలే పద్మావతి, సాకరే సరోజ, అంబలదాగే లక్ష్మీబాయి, సపారె జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ

ఆదోని (అగ్రికల్చర్), మార్చి 10: పట్టణంలోని మల్లికార్జున విద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేదిక్ అబాకస్ మ్యాథ్స్ పోటీలలో వాగ్దేవి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విద్యార్థులు సౌమ్య వేదిక్ మ్యాథ్స్‌లో ప్రథమ స్థానం, అబాకస్ మ్యాథ్స్‌లో విద్యార్థి సుకుమార్ ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. ఆదివారం విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ప్లాస్టిక్ రహిత సమాజం అవసరం

ఆదోని టౌన్, మార్చి 10: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, మిరియాల శ్రీధర్ అన్నారు. ఆదివారం ప్లాస్టిక్ రహిత సమాజం నినాదంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి మహిళలకు బట్టలతో తయారుచేసిన రెండు వేల సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. సంఘం మాజీ అధ్యక్షుడు కాకుబాల్ నాగేష్, ఈరన్న శెట్టి, రఘు, సురేష్, మహిళా విభాగ్ కార్యదర్శి వంకదారు మమతశ్రీ, వెంకటేష్, న్యాయవాది లలిత, కోమల పాల్గొన్నారు.

కేంద్ర పోలీసు బలగాల కవాతు

ఎమ్మిగనూరు, మార్చి10: ఎమ్మిగనూరు పట్టణంలో ఆదివారం డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. పట్టణ పోలీసు స్టేషన్ నుంచి వీధుల గుండా పోలీసు బలగాలు కవాతు చేశాయి. డీఎస్పీ సీతారామయ్య మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బందోబస్తు నిమిత్తం కేంద్ర ప్రత్యేకపోలీసు బలగాలు వచ్చాయన్నారు. పోలీసు బలగాలు వచ్చినట్లు ప్రజలకు తెలిపేందుకు కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కవాతులో పట్టణ, రూరల్ సీఐలు మధుసూదన్ రావు, మోహన్ రెడ్డి, ఎస్ఐలు రమేష్, శరత్ చంద్రారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నందవరం, మార్చి 10: కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శైలజ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ బాలికల 6వ తరగతి ప్రవేశం కోసం ఆరవ తరగతి, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చేరాలనుకునే వారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 6లో 40 సీట్లు, 7లో ఒకసీటు, 9లో రెండు సీట్లు, ఇంటర్మీడియేట్‌లో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈనెల 12నుంచి ఏప్రిల్ 11 వరకు కేవలం బాలికలు మాత్రమే ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మంత్రాలయం మఠానికి రూ.1.64 లక్షల విరాళం

మంత్రాలయం, మార్చి 10 : రాఘవేంద్రస్వామి మఠానికి తెలంగాణ లోని పెబ్బేరు పట్టణానికి చెందిన రాజశేఖర్ అనే భక్తుడు శాశ్వత సేవకు రూ.1,64,500 విరాళంగా ఇచ్చినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్ కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషిలు తెలిపారు. ఆదివారం వేర్వేరు సమయాల్లో కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని చెక్కులను విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా సిద్ధరూఢ స్వామి రథోత్సవం

పెద్దకడుబూరు, మార్చి 10: మండలం కేంద్రం పెద్దకడబూరులో వెలసిన సిద్ధరూఢస్వామి రథోత్సవం ఆదివారం జనసందోహం మధ్య కన్నుల పండుగగా జరిగింది. సిద్ధరూఢస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్లి రథాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం 5 గంటలకు ఆలయం నుడ్డి ఉత్సవమూర్తిని కళసాలతో ఊరేగింపుగా మంగళవాయిద్యాల మధ్య రథం వద్దకు తీసికెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

పోటాపోటీగా గిరకబండ్ల పోటీలు

తుగ్గలి, మార్చి 10: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన గిరకబండ్ల పోటీలు పోటాపోటీగా జరిగాయి. ఆదివారం చెన్నంపల్లిలో గిరకబండ్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభాల యజమానులకు మొదటి బహుమతి రూ.5,116 దాత వీరారెడ్డి, రెండో బహుమతి రూ.3,116 దాత సుబాన్‌వలి, మూడో బహుమతి రూ.2,116 దాత రంజాన్ అందించారు.

వైభవంగా సంగమేశ్వరుని వసంతోత్సవం

మద్దికెర, మార్చి 10: మండల కేంద్రంలోని బుగ్గ సంగమేశ్వరుని ఆలయంలో స్వామివారి వసంతోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం శివపార్వతి, గంగా స్వామి అమ్మవార్ల ఉత్సవవిగ్రహాలను స్థానిక కోనేరులో జలాభిషేకం నిర్వహించి అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో పెట్టి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులను పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, మంగళహారతులు నిర్వహించి వసంతోత్సవాన్ని జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

● వాహనం సీజ్

మంత్రాలయం, మార్చి 10 : మాధవరం చెక్‌పోస్టు సమీపంలో శ్రీకృష్ణ దేవరాయ కాలువ వద్ద ఆదోని పట్టణానికి చెందిన బండే అలీ అనే వ్యక్తి కర్ణాటక నుంచి అక్రమంగా గూడ్స్ వాహనంలో భారీగా కర్ణాటక మద్యం తెస్తుండగా మాధవరం ఎస్ఐ కృష్ణమూర్తి దాడులుచేసి పట్టుకున్నారు. ఆదివారం తుంగభద్ర నది బ్రిడ్జి దాటి వాహనం ముందుకు వస్తుండగా 25 బాక్సులోని 2,400 కర్ణాటక 90 ఎంఎల్ మద్యం టెట్రా ప్యాకెట్లును స్వాధీనం చేసుకొని అలీని అరెస్టు చేశారు. వాహనం ను సీజ్ చేసి నిందితుడిని ఎమ్మిగనూరు కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ వీరేష్, వీరాంజినేయులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.